# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 04 డిసెంబర్ 2024 , పేజీలు 06


## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గడ్డివాము దగ్ధం



**సోన్,డిసెంబర్ 3 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కడ్తాల్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సోమవారం రాత్రి గడ్డివాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన పుట్టి సుదీర్, పుట్టి హరీష్ అనే రైతులు వరి కోతల అనంతరం గడ్డి కట్టలను షెడ్డు వేసి అందులో ఉంచారు. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి గడ్డివాముల షెడ్డు పైనుంచి ఉన్న విద్యుత్ తీగ తెగిపడి మంటలు చేలారేగాయి. దీంతో రైతులకు చెందిన గడ్డి వాముకు నిప్పంటుకుని మంటలు ఎగిసిపడ్డాయి. సమీపంలో ఉన్న బైక్ మెకానిక్ రైతులకు సమాచారం ఇచ్చారు. అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ప్రతాపరెడ్డి, నరోత్తం పెట్రోల్ బంక్ నుండి మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. ఘటనపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలు అర్పినప్పటికీ అప్పటికే మూడు వేల గడ్డికట్టలు పూర్తిగా కాలిపోయాయి. సుమారు 3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని రైతులు వాపోయారు.

## వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు వివరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్3, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.హరీష్రజ్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి లతో కలిసి సంక్షేమ శాఖల అధికారులలతో



విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షించాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రోజు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించి ఏమైనా మార్పు కనిపించినట్లయితే సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 12 వేల మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాల ప్రకారం తగు వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు మానసిక ఆందోళనకు గురి కాకుండా మానసిన వైద్య నిపుణులతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిలో మనోధైర్యాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులకు బయట నుండి ఆహారం లోనికి రాకుండా చర్యలు తీసుకోవాలని, సకాలంలో మెను ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బంధీగా ఉండాలని తెలిపారు.

మిగితా...2లో

## దివ్యాంగుల సంక్షేమం దిశగా ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,03డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్**



దివ్యాంగుల సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణితో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మిగితా...2లో

## దివ్యాంగుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు



తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటుందని, దివ్యాంగుల సమస్యలపై జిల్లా అధికారులు, దివ్యాంగులతో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మిగితా...2లో

## జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయం- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 29, 30, ఈ నెల 1 తేదీలలో అర్వూర్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో భాగంగా మంచిర్యాలలో 8, 10, 12 సంవత్సరాల విభాగంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా గిరిజన క్రీడా పాఠశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని విజేతగా నిలిచారని తెలిపారు. విద్యార్థులు చదువుతూ పాటు క్రీడారంగంలో రాణించాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి మీనారెడ్డి, శిక్షకులు రవి సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**ఆదిలాబాదు,03డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం దివ్యాంగులకు హక్కులను కల్పించడంతో పాటు సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా,శాసన సభ్యులు పాయల్ శంకర్ ఆన్నారు.అంతర్జాతీయ వికలాంగుల



దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,శాసనసభ్యులు పాయల్ శంకర్, మహిళా కమీషన్ సభ్యురాలు ఈశ్వరీ బాయి,డిఎల్సిఏ.కార్యదర్శి సౌజన్య జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఈ





సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని,దివ్యాంగుల కొరకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని,దివ్యాంగుల కొరకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.దివ్యాంగులు తమ తమ ప్రతిభతో వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్నారని దివ్యాంగులు శరీర లోపమే గాని మానసికంగా, స్థిరమైన ఆరోగ్యం కలిగి ఉంటారన్నారు.అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం 2024 థీమ్ఈ సంవత్సరం 2024, అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం థీమ్ “ సమిష్టి స్థిరమైన భవిష్యత్తు కోసం వికలాంగుల నాయకత్వాన్ని విస్తరించడం అందరికీ మరింత సమగ్రమైన , స్థిరమైన ప్రపంచాన్ని సృష్టించడంలో వైకల్యాలున్న వ్యక్తులు పోషించే కీలక పాత్రను గుర్తించడం.శాసన సభ్యులు మాట్లాడుతూ ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రభుత్వ పథకాలతో పాటు ప్రభుత్వము పేదలకు నిర్మించి ఇచ్చే ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వాలని దీని కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీలు గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ.సబిత, దివ్యాంగుల కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సంక్షేమం దిశగా ప్రత్యేక చర్యలు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దివ్యాంగుల






పరిరక్షణ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, దివ్యాంగులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ ఏర్పాటుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల సమస్యల పై ఆన్లైన్లో ఉన్న నంబర్కు వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసినట్లయితే పరిష్కారం పై ప్రత్యేక దృష్టి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం ట్రై సైకిళ్ళు అందించడం జరుగుతుందని తెలిపారు. సంకల్పం, మనోధైర్యంతో ముందుకు సాగాలని, అన్ని రంగాలలో దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించడం జరిగిందనని, దివ్యాంగులు అందరితో సమానంగా రాణించవచ్చని, ప్రభుత్వం ఆ దిశగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. దివ్యాంగులుగా సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండి ఎన్నో సేవలు అందిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి, దుర్గాప్రసాద్, ఎస్.సి.అభివృద్ధి శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, సంబంధిత శాఖల అధికారులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా 2కె రన్‌లో పాల్గొన్న స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

**నిర్మల్ డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా 2కె రన్ లో పాల్గొన్న స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్. ప్రజా పాలన ప్రజా విజయవత్సవాల కార్యక్రమాల్లో భాగంగా 3వరోజు మున్సిపల్, జిల్లా యువజన క్రీడల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2 కే రన్ ను మంగళవారం ఉదయం పట్టణంలోని మంచిర్యాల చౌరస్తా నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జండా ఊపి ప్రారంభించారు.ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సరకాలం పూర్తి చేసుకున్నందున ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి అధికారి జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అదనపు కలెక్టర్ పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, డి వై ఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి, డిసిఓ రాజమల్లు, తహసిల్దార్ రాజు, గిరిజన క్రీడా అధికారి భుక్యా రమేష్, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల సంక్షేమం కొరకు
## ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దివ్యంగా పింఛన్లపై ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అందిన దరఖాస్తులపై వెంటనే స్పందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు కల్పించవలసిన పనులపై చర్యలు తీసుకుంటామని, దివ్యాంగుల ఉపాధి కొరకు



బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలింకో సంస్థ వారితో మాట్లాడి అర్హులైన దివ్యాంగులకు ట్రై సైకిల్ మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగవైకల్యం దేనికి అడ్డు కాదని, సంకల్పం, పట్టుదల, మనోధైర్యం ఉంటే అన్ని రంగాలలో రాణించవచ్చని, ప్రభుత్వం ఆ దిశగా ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అలీబిన్ అహ్మద్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, దివ్యాంగుల సంఘం సభ్యులు వెంకటేష్, సద్దాం ఖయ్యూం, రవిశంకర్, స్వరూప, దివ్యాంగులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు వివరించాలి
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

అనారోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య చికిత్స అందించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి. అభివృద్ధి శాఖ అధికారి రవీందర్రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా సమన్వయకర్త నాగేశ్వర్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ.వి.ఎం. భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,డిసెంబర్03,సూర్య మేజర్ న్యూస్:**



జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద భద్రతా ఏర్పాట్లను హాజీపూర్ మండల తహశిల్దార్ శ్రీనివాసరావు దేశ్పాండేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అంగవైకల్యం శరీరానికే కానీ మనస్సుకు కాదు ... ఎంఈఓ అంజయ్య

**తిర్యాని, డిసెంబర్ 3 ,సూర్య మేజర్ న్యూస్**

అంగవైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదని తిర్యాని మండల విద్యాధికారి కె అంజయ్య పేర్కొన్నారు.మంగళవారం తిర్యాని భవిత కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో అంజయ్య ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎంఈవో మాట్లాడారు. ఆత్మవిశ్వాసంతో ముందుకుళ్తే అంగవైకల్యం ఎక్కడ అడ్డురాకుండా జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ప్రపంచంలో దివ్యాంగులు ఎన్నో అద్భుతాలను సాధించారని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరిస్థితిని చూసి బాధ పడకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. దివ్యాంగులైన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దివ్యాంగులను చిన్న చూపు చూడకుండా వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.కాగా జడ్ పి పాఠశాల ఉపాధ్యాయురాలు మంజుల తన స్వంత ఖర్చులతో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఐఈఆర్ పి లు సుమన్, కుమార్,ఉపాద్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ మండలంలో రోడ్డుపై ఊడిపడ్డ ఐచర్ టైర్

**ఉట్నూర్ డిసెంబర్ 03 సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో మంగళవారం భారీరోడ్డు ప్రమాదం తప్పింది. స్తానిక ప్రజలు తెలిపిన ప్రాకారం




ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుండి కరీంనగర్ వెళ్తున్న ఐచర్ వాహనం మండలంలోని శ్యాంపూర్ గ్రామ సమీపంలోని బ్రిడ్జి వద్ద రాగానే వాహనంలోని ముంగట టైరు ఊడి పక్కన ఉన్న బ్రిడ్జి లోకి పడిపోయింది. దీంతో వాహనం అక్కడే నిలిచిపోవడంతో కొద్దిసేపు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించి ట్రాఫిక్ క్లియర్ చేసారు. అయితే వాహనం పక్కనున్న వాగులో పడితే పెద్ద ప్రమాదం జరిగిదని స్థానిక ప్రజలు తెలిపారు.

## మాలల సింహ గర్జన విజయవంతంచేసిన మండల మాల కుల బంధువులకు హృదయపూర్వక ధన్యవాదాలు

**లక్షెట్టిపేట. డిసెంబర్ 3. సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వివిధ గ్రామాల నుండి మాలలు హలో మాల చలో హైదరాబాద్ సభకు వందలాదిగా వెళ్లిన సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తోగరి కాంతయ్య ధమ్మ నారాయణ పెండం సత్తయ్య అసాది పురుషోత్తం భూపల్లి మల్లేష్ దేవి



బిమయ్య దొంత నర్సయ్య వేముల ప్రేమ్ సాగర్ మలం చిన్నయ్య మినుముల శాంతికుమార్ పెండం రాజన్న గుత్తికొండ శ్రీధర్ మామిడి ప్రసాద్, కోడి సాయిల్ అలుగునూరి నరేష్, వేముల అశోక్ తొగరి ప్రభాకర్ దుంపల ప్రేమసాగర్ మెదరి దేవవరం కోడి సూరయ్య, నంది తిరుపతి, బైరం రవి దాసరి సురేష్ , డానియల్, కోడి రత్నయ్య, కండె మొగిలి అసాది రాకేష్ అసాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించిన ప్రియుడు పెళ్లి చేసుకుంటానని మోసగించడంతో యువతి ఆత్మహత్య

**బెల్లంపల్లి, డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ప్రేమించిన ప్రియుడు పెళ్లి చేసుకుంటానని మోసగించడంతో మనస్థాపానికి గురైన యువతి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. బెల్లంపల్లి వన్ టౌన్ ఏ ఎస్సై నర్సయ్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బెల్లంపల్లి పట్టణంలోని హన్మాన్ బస్తీకి చెందిన జంగెపల్లి స్నేహిత (21)అనే యువతిని పట్టణంలోని మహ్మద్ ఖాసిం బస్తీకి చెందిన బీ ఆర్ ఎస్ వీ నియోజకవర్గ అధ్యక్షుడు ఈదునూరి శ్రీనాథ్ గత కొంత కాలంగా ఆయువతిని ప్రేమిస్తున్నాడని ఏ ఎస్సై తెలిపారు. పెళ్లిచేసుకుంటానని చెప్పి స్నేహితను మోసాగించాడని దీంతో గత కొద్ది రోజులుగా మనస్థాపానికి గురైన యువతి ఇంట్లో సోమవారం రాత్రి ఉరి వేసుకోవడంతో గమనించిన కుటుంబీకులు ఆ యువతిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారన్నారు. చికిత్స పొందు మంగళవారం తెల్లవారుజామున మృతి చెందిందని ఏఎస్సై తెలిపారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీనాథ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్సై తెలిపారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించిన కిష్టాపూర్ విద్యార్థి

**జన్నారం, డిసెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నిర్వహించిన పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం పై హైదరాబాదులోని నాంపల్లిలో ప్రభుత్వ ఆదర్శ అలియా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జన్నారం మండలం కిష్టాపూర్




ఉన్నత పాఠశాల విద్యార్థి వేల్పుల నరేందర్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాఖ సంచాలకులు దేవసేన అలాగే విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య చేతుల మీదుగా బహుమతితోపాటు, ప్రశంసా పత్రాన్ని నరేందర్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాముఖ కమలాకర్, రాజన్న, గోవర్ధన చారి, బుచ్చి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ద్వితీయ స్థానాన్ని సాధించిన విద్యార్థి నరేందర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, సెక్టోరల్ అధికారులు శ్రీనివాసరావు, సత్యనారాయణమూర్తి, చౌదరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంగ, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని మోసం... బాధితుడు పోలీసులకు ఫిర్యాదు

**నేరడిగొండ,డిసెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్.**

నేరడిగొండ మండలం కుమారి గ్రామానికి చెందిన శేఖర్ రెండు ఏళ్ల క్రితం అనంతపూర్ జిల్లాలో కోచింగ్ సెంటర్లలో విద్యను అభ్యసించే వాడు ఇదే క్రమంలో శేఖర్‌కు కుంచి కళ్యాణ్ అనే వ్యక్తి పరిచమాయ్యడు. నీకు ఉద్యోగం ఇప్పిస్తానని శేఖర్ కు మాయ మాటలు చెప్పి శేఖర్ వద్ద నుండి 5 లక్ష 80 వేలు కాజేశాడు. నకలి కాల్ లెటర్ సైతం శేఖర్‌కు అందించాడు. కాల్ లెటర్ చెల్లక పోవడంతో సదరు వ్యక్తి పోలీసులను సంప్రదించాడు. పోలీసులకు ఫిర్యాదు చెయ్యడం తో పోలీసులు మోసగించిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆదిలాబాద్ రైల్వే ప్రాంగణం వద్ద అనుమానస్పద వ్యక్తి కనిపించడం తో పోలీసులు ఆ వ్యక్తిని విచారించారు. విచారణలోని వ్యక్తి కుంచి కళ్యాణ్ అని తేలింది. శేఖర్ అనే వ్యక్తిని ఉద్యోగం నిమిత్తం 13 లక్షలు డిమాండ్ చేసానని శేఖర్ వద్ద నుండి డబ్బులు తీసుకున్నానని అంగీకరించాడని తెలుపడం తో పోలీసులు కుంచి కళ్యాణ్ ను రిమాండ్ కు తరలించారు.




## సింగరేణి వ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవాలు ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు

**శ్రీరాంపూర్, డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా వ్యాప్తంగా ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఎన్ టి యు సి కేంద్ర కమిటీ , శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ, 135 సంవత్సరాలుగా సింగరేణి, దేశ సేవలో ఉంది అని, సింగరేణి సంస్థ మరొక 100 సంవత్సరాలు మనుగడ సాధించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి




విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు ,పొంగులేటి సుధాకర్ రెడ్డి, సీతక్క, కోల్ బెల్ట్ లో 12 మంది శాసన సభ్యులను, ,పార్లమెంట్ సభ్యులను సమన్వయం చేస్తూ, అనునిత్యం కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ మినిమమ్ వేజెస్ చైర్మెన్ వేజ్బోర్డ్ సభ్యులు,ఐ.ఎన్.టి.యు.సి. సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్, కార్మికుల సమస్యలపై 40కి పైగా, ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి లేఖలు వ్రాసి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న డిపెండెంట్ వయస్సును 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని,ఒక్క రూపాయి ప్రీమియం చెల్లించకుండా ఒక కోటి రూపాయల నుండి ఒక కోటి యాభై లక్షల వరకు కార్మికులకు ఇన్సూరెన్స్ వర్తింప చేశారని, అన్నారు.జైపూర్ పవర్ ప్లాంట్ మరొక 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ నిర్మిస్తున్నారని దీని వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, అన్నారు. సిపిఆర్ఎంఎస్ 8 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం.కోల్ బెల్ట్ ప్రాంతాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించడం. కాంట్రాక్టు కార్మికులకు 25 వేల మందికి -5,000/-ల బోనస్‌గా కల్పించడం జరగిందని,రాబోవు కాలంలో సింగరేణి కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు అనేక హక్కులు సాధించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులకు మరింత సేవ చేయడానికి ఐ.ఎన్.టి.యు.సి.ముందుంటుందని విజ్ఞప్తి చేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి.

### - సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు ఏరియా కార్యదర్శి గందం రవి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ సభ డిసెంబర్ 4న పెద్దపల్లిలో జరగనున్నది ఇందులో సింగరేణిలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై స్పష్టమైన ప్రకటన చేయాలని మంచిర్యాల జిల్లా మందమర్రి డివిజన్ పరిధిలోని సివిక్ కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో సింగరేణి కాలరీస్ కార్మిక సంఘం సిఐటియు ఏరియా కార్యదర్శి గంధం రవి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెల రోజుల్లో కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుతామని ఎమ్మెల్యే నుంచి స్వయాన ముఖ్యమంత్రి వరకు హామీ ఇచ్చారు. డిసెంబర్ 9 నాటికి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతుంది. అయిన ఇప్పటికి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదలపై ఎలాంటి స్పష్టత ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. పైగా ప్రజాపాలన విజయోత్సవ సభల పేరుతో హడావిడి తప్ప కార్మికులకు జరిగిన మేలేమి లేదు. ఇప్పటికైనా పెద్దపల్లికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్, కుమార్, అరుణ్, నరేష్, రవిందర్, లక్ష్మి, అనిత, శారద, విజయ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణహిత ప్రాజెక్టు కోసం 60 శాతం నిధులు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధం

### - సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు

**కౌటాల,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత ప్రాజెక్టు విషయంలో ఒక సంవత్సరం వృధా చేసిందని, వెంటనే ప్రాజెక్టు రిపోర్టు సమర్పిస్తే కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదని తెలియజేశారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంలో చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పుష్పలత, ఏఓ ప్రేమలత, భాజపా జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మాజీ



జడ్పీటిసి ఎల్ములే మల్లయ్య, మాజీ ఎంపీటీసీ దుర్గం మోతిరాం, మండల అధ్యక్షులు వాను పటేల్, మండల ప్రధాన కార్యదర్శి మిథున్ కవిరాజ్, కుంచాల సత్తయ్య, మాజీ సర్పంచ్ బండురావు, సదన్ రెడ్డి, దీకొండ సత్తయ్య, తిరుపతి గౌడ్, అశోక్, చందు, తిరుపతి, నానాజీ, వెంకటేష్, భూమన్న, రవి, బాబురావు, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజికతనిఖీ

**వాంకిడి డిసెంబర్ 3,సూర్య మేజర్ న్యూస్**

2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులపై మంగళవారం డిఆర్డివో దత్తారావు ఆధ్వర్యంలో సామాజికి తనిఖీ ప్రజా వేధిక నిర్వహించారు. గత 10 రోజుల నుంచి మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ బృందం వారు ఉపాధి హామీ పథకం ద్వార చేపట్టిన పనులు,ఖర్చులకు సంబంధించిన రికార్డులపై ఆడిట్ నిర్వహించి, డిఆర్పిలు నివేధికలను రూపొందించారు. ఖర్చుల్లో అవకతవకలు,అభివృద్ధిపై ప్రజావేధికలో డిఆర్డివో దత్తారాం సమక్షంలో వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మండలంలో ఉపాధిహామిలోని 451 పనులకు సంబంధించి రూ.4.57 కోట్లు ఖర్చు కాగా పిఆర్‌లోని 99 పనులకు సంబంధించి రూ.3.16 కోట్లు ఖర్చు అయినట్లు వెల్లడించారు. పనుల్లో జరిగిన అవకతవకలపై విచారించి సంబంధిత అధికారులపై జరిమాన




రూ.58,000తో పాటు రికవరీ రూ.10.97.702వేశారు. ఈ సందర్భంగా డిఆర్డివో మాట్లాడుతూ సామాజిక తనిఖీలు, ప్రజా వేధికల నిర్వహణ ద్వారా అధికారుల్లో మేల్కొలుపు వస్తుందని అన్నారు. ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాల ద్వారా పని కల్పిస్తుందని, రైతులు పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిధుల - వినియోగంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.

## సూపర్వైజర్‌ను వేంటనే విధులు నుండి తొలగించాలి

**గుడిహత్నూర్, డిసెంబర్3 ,మేజర్ సూర్య న్యూస్:**

గుడిహత్నూర్ అంగన్వాడి సెక్టర్ సూపర్వైజర్ రూప ను విధుల నుండి తొలగించాలని ఏఐటియుసి అనుబంధం తెలంగాణ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దరాడే ఛాయ, చంద్రకళ ఆదిలాబాద్ అర్బన్ ఐసిడిఎస్, సిడిపిఓ వనజ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవేందర్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ , ఆయాలను మానసిక వేధింపులకు గురి చేస్తున్న గుడిహత్నూర్ మండల సెక్టర్ సూపర్వైజర్ రూపను వెంటనే బాధ్యతల నుండి తొలగించి ఆమె స్థానంలో వెంటనే వేరే సూపర్వైజర్ ను నియమించాలన్నారు. అంగన్వాడి కూలీలను వెంటనే భర్తీ చేసి అంగన్వాడి టీచర్ల మరియు ఆయాల పని భారం తగ్గించి, అంగన్వాడిలు చేసిన సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ రెండు లక్షల బెనిఫిట్స్ ,ఆయాలకు లక్ష రూపాయల బెనిఫిట్స్ వెంటనే అమలు చేయాలన్నారు. అంగన్వాడి, ఆయాల సమస్యలను పరిష్కరించని ఎడల అందరిని ఏకతాటిపై తెచ్చి భారి ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగీత, ఇందుమతి, సలీమ, జంగుబాయి, లలిత, లక్ష్మి మహనంద, సుకుమారి, సుమిత్ర సరిత తదితరులు పాల్గొన్నారు.



### సీఎం కప్ పోటీల నిర్వహణకు
## అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

సీఎం కప్ పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సీఎం కప్ పోటీల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్లు, సమగ్ర ఇంటింటి సర్వే, ప్రభుత్వ వసతి గృహాల పర్యవేక్షణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలు సీఎం కప్ క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మొదట గ్రామీణ స్థాయిలో పోటీలు నిర్వహించి, వాటిలో విజయం సాధించిన వారికి మండల, జిల్లా స్థాయిల్లో పోటీలు నిర్వహించాలని సూచించారు. పోటీల నిర్వహణకు గ్రామాల్లో ఆట మైదానాలను గుర్తించి, పోటీలకు సిద్ధం చేయాలన్నారు. క్రీడల నిర్వహణలో క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, టెంట్ సహా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ గడువును డిసెంబర్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. క్రీడల్లో అధిక సంఖ్యలో యువత పాల్గొనే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ స్థాయిలో నలుగురు సభ్యులతో కూడిన బృందానికి పంచాయతీ కార్యదర్శి ఛైర్మెన్ గా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ నెల 7 - 8 తేదీల్లో గ్రామీణ స్థాయి, 10 నుంచి 12 తేదీల్లో మండల స్థాయి, 16 నుంచి 21 తేదీల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులంతా గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలోని పోటీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పోటీలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ 97.22 శాతం పూర్తి అయ్యిందని తెలిపారు. డేటా నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కేజీబీవి, వసతి గృహాల్లోకి బయటి వ్యక్తులను అనుమతించకూడదని అధికారులను ఆదేశించారు. వసతి గృహ ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు వసతి గృహాలను తనిఖీ చేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, డిఆర్డీఓ విజయలక్ష్మి, డీఈఓ రామారావు, డిపిఓ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ గోవింద్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహా రెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలలో
### అభ్యాస గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థుల ప్రతిభ

**బెల్లంపల్లి, డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

మినిస్ట్రీ ఆఫ్ కల్చర్-గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ సర్వీస్ స్కీం ఆధ్వర్యంలో మంచిరాల నృత్య కళాశాల అసోసియేషన్, టాలెంట్ నిత్య కళానిలయ ఆధ్వర్యంలో మందమర్రి లోని సి ఇ ఆర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన బాల ప్రతిభా ఉత్సవ్ రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలలో అభ్యాస గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నుండి 9 మంది విద్యార్థులు పాల్గొని, శాస్త్రీయ, జానపద సినిమా నృత్య, ఫ్యాన్సీ డ్రెస్ షో పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకోవడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.



### దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు
## చర్యలు తీసుకుంటాము
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.మంగళవారం పట్టణంలోని టిఎన్జీఓ



సంఘ భవనంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఫైజాన్ అహ్మద్ (జిల్లా ఇన్చార్జి సంక్షేమ అధికారి) సీనియర్ సివిల్ జడ్జి రాధిక లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో దివ్యాంగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమానికై ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నాయని,వాటిని వినియోగించుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని తెలిపారు.దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారాదని సూచించారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. దివ్యాంగుల చట్టాలు, వారికి ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇదివరకే జిల్లాలో అలిమ్కో సంస్థ వారి ఆధ్వర్యంలో క్యాంపులు నిర్వహించామని తెలిపారు. అర్హులైన 868 మంది దివ్యాంగులకు 1429 ప్రత్యేక పరికరాలు త్వరలోనే అందిస్తామన్నారు. సదరం క్యాంపులు నిర్వహించి అర్హులైన వారికీ ధ్రువ పత్రలను అందిస్తామని తెలిపారు.అలాగే బస్ పాస్, సబ్సిడీ రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపు, వీల్ చైర్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అనేది సమాజంలో దివ్యాంగులకు సమాన అవకాశాలు,హక్కులు, గౌరవాన్ని అందించే ప్రాముఖ్యమైన అంశమని తెలిపారు.భారతదేశంలో దివ్యాంగుల హక్కుల చట్టం, 2016 దీనికి బలమైన చట్టబద్ధతను కల్పించిందని దివ్యాంగుల హక్కులను పరిరక్షించడానికి వారి జీవిత ప్రమాణాలను మెరుగుపరచడానికి ముఖ్యమైన నిబంధనలు చేయడం జరిగిందని తెలిపారు. ఉద్యోగాల్లో, విద్యాలో, పౌరసేవలలో 4% రిజర్వేషన్‌ను అందించడంతో పాటు దివ్యాంగుల పట్ల వివక్ష చేయకుండా, వారి హక్కులను పరిరక్షించే విధానాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల పట్ల సానుకూల దృష్టి, గౌరవం చూపుతూ వారి హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన దివ్యాంగులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ రాజేందర్, మెప్మా పీడీ సుభాష్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీఎస్పీ ప్రభాకర్, ఎ సిడిపివో నాగలక్ష్మి, సంక్షేమ శాఖ అధికారులు, దివ్యాంగుల సంక్షేమ సంఘ నాయకులు, దివ్యాంగులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### మనుగడలో లేని కొన్ని గుర్తింపు సంఘాలు,
### చౌకబారు రాజకీయాలు చేస్తున్నాయి
### - ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ: ఎండి అక్బర్ ఆలీ

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా ఆర్కే సిపీహెచ్పీలో ఫిట్ కార్యదర్శి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ పాల్గొని 28 తారీకు రోజు జరిగిన కార్పొరేటర్



స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ గురించి కార్మికులకు వివరించడం జరిగింది, 10 సంవత్సరాలుగా కార్పొరేటర్ స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ నిర్వహించకుండా చూస్తూ ఉన్న కొన్ని కార్మిక సంఘాలు మనగాడలో లేని గుర్తింపులోకి రాని సంఘాలు చౌకబారు రాజకీయాలు చేస్తూ గుర్తింపు సంఘంపై పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నాయని ఇకనైనా చౌకబారు రాజకీయాలు మానుకొని కార్మికుల సమస్యల కోసం పోరాడాలని అక్బర్ ఆలీ హితువు పలికారు, అలాగే స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో డైరెక్టర్ పా దగ్గరా అవగాహన కుదిరిందని అందులో మైనింగ్ స్టాఫ్ సమస్య మైనింగ్ స్టాప్ సిబ్బంది మెడికల్ అన్ఫిట్ అయితే గతంలో లాగా సూటబుల్ ఉద్యోగం ఇవ్వకుండా జనరల్ మజ్దూర్ ఇచ్చారని పది సంవత్సరాల నుంచి వారిని పట్టించుకోకుండా ఉన్న హెచ్ఎంఎస్ ,సిఐటియు, టీ బిజీ కేస్ యూనియన్లు ఏఐటియుసి నీ విమర్శించడం హాస్యాస్పదమని ఆయన అన్నారు, మైనింగ్ సిబ్బంది అండర్ గ్రౌండ్ లో మెడికల్ అన్ఫిట్ అయితే సర్ఫేస్లో సూటబుల్ ఉద్యోగం వచ్చేలా అగ్రిమెంట్ చేయించామని అలాగే జె ఎం ఈ టి సోదరులు ఉద్యోగం చేయలేక ఉద్యోగం కోల్పోయిన వారికి వన్ టైం మెజర్ కింద అదే ఉద్యోగంలోకి తీసుకునే విధంగా ఉప్పందాం జరిగిందన్నారు అలాగే ట్రేడ్ మెన్ సోదరులకు అనారోగ్య కారణాలతో అన్ఫిట్ అయితే వీరికి కూడా సూటబుల్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తామని అన్నారు, పెరిక్స్ పైన ఇన్కమ్ టాక్స్, సొంతింటి కల సహకారం కోసం యాజమాన్యంతో ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పిస్తామని లేని ఎడల పోరాటాల చేసైనా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, కమిటీ మెంబర్లు శ్రీధర్ రావు, కృష్ణస్వామి, దూత భాస్కర్, సీతారామారావు, క్రాంతి మల్లమ్మ విజయ్ కుమార్ నరేందర్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

### అమరజీవి కామ్రేడ్
## నక్క బాల మల్లేష్ కి ఘన నివాళి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ సిపిఐ పార్టీ పట్టణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం అమరజీవి కామ్రేడ్ నక్క బాల మల్లేష్ కి ఘన నివాళులు అర్పించడం జరిగింది, బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలపడం జరిగింది,ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బాల మల్లేష్ మరణించడం పార్టీకి తీరని లోటు అని ఆయన ఏ ఐ ఎస్ ఎఫ్ కార్యకర్తగా పనిచేసే అంచలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి ప్రజాసంఘాల బలోపేతానికి ఎంతో కృషి చేశారు అని అన్నారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రంగారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శిగా బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఎన్నో సేవలు చేశారు అని అన్నారు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఆ ప్రాంత బడుగు బలహీనవర్గాల ప్రజల హక్కుల కోసం భూమి లేని వారికి భూమి పంచి అనేకమందికి ఇండ్లు ఇప్పించడం జరిగిందని అన్నారు, బాల మల్లేష్ రాష్ట్ర పార్టీ అనేక సేవలులు అందించారని వారి మరణం పార్టీకి ప్రజాసంఘాలకు తీరనిలోటని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, నక్క వెంకటస్వామి, సిపిఐ నాయకులు శటగోపం కిష్టయ్య, కారకురి రాయలింగు, గుడిసెల గురువయ్య, జంగపల్లి సత్యనారాయణ,ఎగూడ మొండి,ఈరవేణి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
నేటి దినపత్రిక
బుధవారం 04 డిసెంబర్ 2024

## జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్



కమిషనర్ భుజంగరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా భారతి విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఇంటి నుండి చెత్తను తప్పనిసరిగా సేకరించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడినందున సమస్యలను సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని, పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని




తెలిపారు. ప్రతిరోజు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమైనదని, వ్యాపార, వాణిజ్య సంస్థల యజమానులు, గృహాల యజమానులు చెత్తను తప్పనిసరిగా చెత్త బండిలో వేయాలని, ఈ విషయంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఈ క్రమంలో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్య సేవలు పొందాలని తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో మహిళ సంఘాలకు 1 కోటి 20 లక్షల రూపాయల చెక్కును అందించడం జరిగిందని తెలిపారు. ఇంతకుముందు ఆసిఫాబాద్ పట్టణంలో పారిశుధ్యం పై చేపట్టిన అవగాహన ర్యాలీలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి బస్టాండ్ ఏరియాలో గల కామ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పారిశుద్ధ్య ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, మెప్మా ప్రాజెక్టు అధికారి మోతిరాం, బ్యాంకు మేనేజర్, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు బూత్ స్థాయి సహాయకుల జాబితాను అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కొరకు రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి సహాయకుల జాబితాను అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా



కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణలో భాగంగా వచ్చిన దరఖాస్తులను ఈ నెల 24వ తేదీలోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జనవరి 6, 2025 న ఓటరు తుది జాబితాలో ప్రచురించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రంలో తమ సహాయకులను నియమించి వారి జాబితాను అందించాలని తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పట్టభద్రుల ఎం.ఎల్.సి., ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. ఓటరు జాబితాలో పేర్లు నమోదు కొరకు ఈ నెల 9వ తేదీ వరకు అవకాశం ఉందని, అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు తప్పిన ప్రమాదం

**నేరడిగొండ డిసెంబర్. 3. సూర్య మేజర్ న్యూస్ :**

నిజాంబాద్ నుంచి బయలుదేరిన ఆర్టీసీ బస్సు మండలంలోని నేరడిగొండ టోల్ ప్లాజా సమీపం వద్ద ముందర వెళుతున్న కంటైనర్ ను బస్సు ఢీ కొట్టింది. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి గాయాలు




కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు దీంతో పెను ప్రమాదం తప్పిందని అన్నారు ఢీకొట్టడం వలన బస్సు అద్దాలు పగిలి ముందర భాగం దెబ్బ దెబ్బతిన్నది పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

### - ఆత్రం సుగుణక్క, కొక్కిరాల విశ్వప్రసాద్ రావు

**జైనూర్ డిసెంబర్ 3 సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క,కొమరంభీం డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు అన్నారు. జైనూర్ మండల



కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవాల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్బంగా జై నూర్ మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలతోపాటు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి లింగాపూర్, సిర్పూర్ యూ, జైనూర్ మండలాల కార్యకర్తలు,అభిమానులు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాద్, మూడు మండలాల అధ్యక్షులు, షైక్ ముఖిద్, లోకేందర్, గోవింద్ రావ్, నాయకులు శేక్కు ప్రకాష్, రషీద, గంగారం, కృష్ణ, తదితరులు పాల్గొనారు.

### విద్యార్థులకు మెనూ ప్రకారం

## నాణ్యతమైన భోజనం అందించాలి

**నేరడిగొండ, డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం అల్పావిద్యార్థినులకుహారం కలుషితం కాకుండా అవసరమైన అన్ని



జాగ్రత్తలు తీసుకోవాలని మైనింగ్ ఎడి రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని బుగ్గారాం గ్రామ టీజీటిడబ్ల్యు యూఆర్ జూనియర్ కళాశాల విద్యాలయాన్ని మైనింగ్ ఎడి రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం,ఇతర సరుకుల నాణ్యతను,వాటి కాలపరిమితిని తనిఖీ చేశారు. విద్యార్థినులతో పాఠశాల సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందించాలని సంబంధింత అధికారులకు సూచించారు.

### మాలల సింహ గర్జన

## మహాసభ విజయవంతం

### - సభను విజయవంతం చేసిన ప్రతి మాల కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు.

**బెల్లంపల్లి, డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో మాల సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ తోగరు సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా కో కన్వీనర్స్ ముఖ్య నాయకుల సమావేశ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 1న జరిగిన మాలల సింహగర్జన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపు మేరకు మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి మాల కుటుంబ సభ్యులు అన్ని గ్రామాలలో గడప గడప నుండి సుమారుగా 6000 మంది తరలివచ్చి సభను విజయవంతం చేసినందుకు జై భీమ్‌లు కృతజ్ఞతలు తెలియజేశారు. మాలలందరూ ఇలాగే ఒక్కతాటి పైకి వచ్చి ఐకమత్యంగా ఉండి అంబేద్కర్ ఆశయాల కోసం మాలల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని మాలలు విద్యారంగంలో ముందుండి విద్యావంతులై డాక్టర్ బాబాసాహెబ్ చూపించిన మార్గంలో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. త్వరలోనే మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి ప్రతి మాల గడపను కలిసి భవిష్యత్తులో చేపట్టబోయే మాలల ఉద్యమంలో భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల, మాల ఉద్యోగుల జేఏసీ మంచిర్యాల జిల్లా కో కన్వీనర్లు జూపాక సుధీర్, దాసరి వెంకట రమణ,కూన రవి కుమార్, ఆసాది పురుషోత్తం,గజేల్లి లక్ష్మణ్, కుంభాల రాజేష్, మత్తమాల పుల్లయ్య, పొట్ట మధుకర్,భూపెల్లి మల్లన్న, కాసర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీపై ఆందోళన వద్దు

**నేరడిగొండ,డిసెంబర్3,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కుమారి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతు నాయకులు మంగళవారం రోజున హైదరాబాదులోని రిజిస్టర్ ఆఫీసర్ శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. కుమారి గ్రామములోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రుణాలు మాఫీ కానందున రైతుల రుణాలు మాఫీ కావాలని కోరారు. రుణమాఫీ కానీ రైతుల డటాను వారి వివరాలు ఆధార్ కార్డు అకౌంట్ ఏవైనా తప్పులు దొర్లితే సి ఓకు,అదిలాబాద్ జిల్లా ఆడిటర్ ఆధ్వర్యంలో వాటిని సరిచేసి హైదరాబాద్ ఆడిటర్ వ్యవసాయ శాఖకు పంపుతామని,రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుణమాఫీ కాని సంఘాల నాయకులు సిఓలు ఆడిటర్స్ అందరూ పాల్గొన్నారు.



# విద్యార్థుల మానసిక స్థితిగతులను ఎల్లప్పుడు పర్యవేక్షించాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతినిధి,03,సూర్య మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ విద్యార్థుల మానసిక స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్యతో కలిసి సంక్షేమశాఖల అధికారులు,ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థుల శారీరక పరిస్థితి,మానసిక ప్రవర్తనలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో టెలీ మానస్ ద్వారా మానసిక వైద్య నిపుణులు డాఎ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డ్రగ్స్ డి-అడిక్ట్, పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన ఇతర మానసిక సమస్యలపై వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాలల సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేయాలని, ఇందులో భాగంగా 14416 నంబర్ ద్వారా టెలీ మానస్ సేవలు పొందవచ్చని తెలిపారు. యు-డైస్ పోర్టల్లో విద్యార్థుల పూర్తి వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, జూనియర్ కళాశాల విద్య పూర్తి చేసుకొని వెళ్ళే సమయంలో విద్యార్థుల విద్యార్హత ధృవపత్రాలు డిజి లాకర్లో ఉంచబడతాయని, ప్రతి విద్యార్థి ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకునేలా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని,ప్రతిజూనియర్ కళాశాల నుండి ఒక నోడల్ అధికారి ఐ.ఎన్.ఓ. రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలోని జూనియర్ కళాశాలలో 13 వేల 18 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, ఇప్పటి వరకు యు-డైస్ పోర్టల్లో 11 వేల 500 మంది విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసుకున్నారని,మిగిలిన వారు త్వరగా చేసుకునేలా కళాశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు చేసుకోవడంలో అనుసరించే విధానాన్ని విద్యార్థులకు వివరించాలని, సకాలంలో దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.క్రమంతప్పకుండాపేరెంట్స్ సమావేశాలు నిర్వహించి విద్యార్థులపై ఒత్తిడిని నియంత్రించి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిసిసి సరుకులు
# పక్కదారి పట్టింది నిజమే..!
### - జిసిసి ఛైర్మన్ కోట్నాక తిరుపతి



**ఆసిఫాబాదు,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ మండలం దాడానగర్లో ఆదివారం అక్రమంగా నిత్యవసర సరుకులు రవాణా చేస్తున్న జిసిసికి చెందిన వాహనంను స్థానికుల సమాచారం మేరకు పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. కాగా అక్రమంగా తరలిస్తున్న నిత్యవసర వస్తువుల పట్టుకున్నట్టు పోలీసులు స్థానిక తహసిల్దార్కు సమాచారం ఇచ్చారు. అయితే రెవెన్యూ అధికారులు మంగళవారం నాటికి కూడా పంచనామా నిర్వహించకపోవడం గమనార్హం. ఇదే విషయమై విలేకరులు కాగజ్నగర్ తహసిల్దార్ ను ప్రశ్నించగా సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమం ఉండడం వలన పంచనామా నిర్వహించలేదని సమాధానం ఇచ్చారు. కానీ మంగళవారం ఉదయం ఐదు గంటలకే వాహనంను వదిలిపెట్టినట్లు జిసిసి సిబ్బంది తెలిపారు.పంచనామనిర్వహించకుండానే అక్రమంగా నిత్యవసర సరుకులు రవాణా చేస్తున్న వాహనాన్ని వదిలివేయడం పైపలు అనుమానాలు వెలువడుతున్నాయి. పౌరసరఫరాల విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వారికి అప్పగించినట్లు వారు పంచనామ నిర్వహిస్తారని తహసిల్దార్ తెలిపారు. ఇదే విషయమై జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి సంఘటన స్థలాన్ని పరిశీలించి తరలిస్తున్న వస్తువులను గమనించి ఆ వస్తువులను పరిశీలించి ఆ వస్తువులు కాలం చెల్లినవి కావని,ఆ వస్తువులను అక్రమంగా తరలించినట్లు బహిర్గతమైందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ప్రాజెక్టు ఆఫీసర్ ఐటీడీఏ ఉట్నూరుకు తెలియజేస్తామన్నారు.అక్రమంగా నిత్యవసర సరుకులు తరలిస్తున్న విషయం జిసిసి హైదరాబాద్ ఉన్నత అధికారులకు తెలియజేస్తామన్నారు. అక్రమంగా సరుకుల రవాణా చేస్తున్న అధికారులపై శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. పలు పత్రికలలో ఇదే విషయమై వార్తలు రావడంతో జిసిసి డివిజనల్ మేనేజర్ రామనందం విచారణకై వచ్చారు. సంఘటన జరిగిన తీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విలేకరులు వివరణ కోరగా చైర్మన్ ఏమి చెప్పారు అని తిరిగి ప్రశ్నించారు. చైర్మన్ చెప్పిందే రాసుకోండని చెప్పడం గమనర్హం. మీరేమీ గమనించారని ప్రశ్నించగా చార్జ్ తీసుకోవడంలో జరిగిన సంఘటనగా గుర్తించామని, పొరపాటు జరిగినట్లు పేర్కొన్నారు. ఏది ఏమైనా అధికారులు మాత్రం కట్టు కథలుగా సృష్టిస్తున్నట్లు అర్థమవుతుంది. నిత్యవసర సరుకుల అక్రమ రవాణా గత కొంతకాలంగా జరుగుతున్నదని తమ పేర్లు చెప్పడానికి ఇష్టపడని జిసిసి సిబ్బంది తెలియజేశారు.



# ప్రజాపాలన పాలనలో భాగంగా
# క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో విజయోత్సవాలు



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్.** ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమములో భాగంగా మంగళవారం గౌరవ కౌన్సిల్ సభ్యులచే స్థానిక విఠల్ నగర్ చౌరస్తా నుండి రాజీవ్ చౌక్ చౌరస్తా వరకు ర్యాలీ కార్యక్రమము నిర్వహించడము జరిగినది, ర్యాలీ తదనంతరము రాజీవ్ చౌక్ చౌరస్తా వద్ద కౌన్సిల్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ప్రజాపాలన విజయోత్సవముల గురించి ప్రసంగించడము జరిగినది, తర్వాత కార్యాలయము నందు ఏర్పాటు చేసిన కార్యక్రమములో భాగంగా ముందుగా కార్యాలయ పారిశుద్ధ్య విభాగములో పనిచేయు కార్మికులలో గల ఉత్తమ కార్మికులకు గౌరవ కౌన్సిల్ సభ్యులచే శాలువాతో సన్మానము అలాగే పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు నూనెలు అందజేయడము జరిగినది, తర్వాత మెప్మా విభాగములో గల ఎస్ హెచ్ జి సంఘాలకు గౌరవ కౌన్సిల్ సభ్యులచే బ్యాంకు లింకేజ్ ప్రొసీడింగ్స్ అందజేయడము జరిగినది, మెడికల్ సిబ్బందిచే పారిశుద్ధ్య సిబ్బందికి, కార్యాలయ సిబ్బందికి, గౌరవ కౌన్సిల్ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్, జంగం కళ, మున్సిపల్ కమిషనర్ జి రాజు, వైస్ చైర్మన్ అర్రం విద్యా సాగర్ రెడ్డి, గౌరవ కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మేనేజర్ డి. స్వామి, రెవిన్యూ ఆఫీసర్ కె. సతీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# వివిధ చట్టాలపై విద్యర్థులకు పోలీస్‌శాఖ వారి సూచనలు



**కడెం,డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్ :** పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, ట్రాఫిక్‌రూల్స్, షీటీం, మహిళల భద్రత చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ చదువు ను కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చన్నారు. లక్ష్యాన్ని ఏర్పర్చుకుని దానిని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు. ఇటీవల సైబర్ నేరాలు పెరిగాయని లాటరీ పేరుతో ఫోన్‌కు మెసేజ్‌లు పంపి డబ్బులు ఆశ చూసి అకౌంట్లో డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులకు జాగ్రత్తలు చెప్పాలన్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవడంతోపాటు కుటుంబ సభ్యుల భద్రతపై తల్లిదండ్రులకు సూచనలు చేయాలన్నారు. ఇందులో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జన్నారంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**జన్నారం, డిసెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలను మంగళవారం జన్నారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పొనకల్ ప్రాథమిక పాఠశాలలో భవిత సెంటర్లో అధికారుల సమక్షంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రులు దివ్యాంగుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం అందించే సేవలను వినియోగించుకోవాలని, దివ్యాంగులకు ఎలాంటి సహాయం అయినా చేయడానికి ముందుంటామన్నారు. అనంతరం జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామన్న, జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు నారాయణ, తిరుమల, ఆకర్షణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయురాలు మృతి

**బెల్లంపల్లి, డిసెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తికి చెందిన ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయురాలు పుత్తూరి పరిమళ (51) తీవ్ర అనారోగ్యానికి గురై మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. గతమూడు నెలలుగా ఆమె క్యాన్సర్ వ్యాధితో బాద పడుతోంది. క్యాన్సర్ వ్యాధి చివరి అంకానికి చేరుకోవడంతో కుటుంబీకులు మూడు రోజుల క్రితం ఆమెను చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో మృతి చెందింది. కాగా పరిమళ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఆమెకు భర్త ముగ్గురు పిల్లలు ఉన్నారు. జిల్లాలో మంచి పేరుగాంచిన వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పేరు గాంచిన పరిమళ మృతి చెందిన విషయం తెలియగానే రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యుడు రేనికుంట్ల ప్రవీణ్, సిబిసిఐడి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పూలయాల రవికుమార్, మంచిర్యాల ,ఆసిఫాబాద్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో వ్యాయామ ఉపాధ్యాయులు ఆమె నివాసానికి చేరుకొని సంతాపం తెలిపారు. పట్టణంలోని పెద్ద బుగ్గ రోడ్ లోగల వారి వ్యవసాయ భూమి లో మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

# వంతెన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**కుబీర్,డిసెంబర్ 03,సూర్య మేజర్ న్యూస్**

పంచాయతీరాజ్ శాఖ ద్వారా 54 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న దార్ కుభీర్ గ్రామ వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సరైన వంతెన లేక దార్ కుబీర్ వాసులు ఇబ్బందులు పడుతున్నారన్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో నిధులు మంజూరు చేసిన మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు,అధికారులు పాల్గొన్నారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన 6అబద్ధాలు 66మోసాలు కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర పాలనపై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.